# తెలంగాణ ప్రజలంతా కేసీఆర్ వైపే..

- కల్వకుర్తి బీఆర్ఎస్ ఇన్‌చార్జి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి
- గులాబీగూటికి రాచూర్, బైరాపూర్ కాంగ్రెస్ నేతలు


గోళి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న రాచూర్ యువకులు

వెల్దండ, నవంబర్ 27:తెలంగాణ ప్రజలంతా సీఎం కేసీఆర్ వైపే ఉన్నారని, బీఆర్ఎస్‌కు 100 సీట్లు ఖాయమని కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం వెల్దండ మండలంలోని బైరాపూర్ గ్రామ మాజీ వార్డు సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొడుపురి అల్లాజీతోపాటు రాచూర్‌కు చెందిన 20మంది యువకులు గంగదారి రమేశ్, దుబ్బరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీవాస్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వెల్దండలో వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోళి మట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. 70ఏండ్లలో చేయలేని వారు ఇప్పుడు చేస్తారన్న గ్యారెంటీ ఏంటీ అని ప్రశ్నించారు. 6గ్యారెంటీలు చెప్పి కర్ణాటక ప్రజలను మోసగించినట్లే తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందన్నారు. తెలంగాణ ప్రజలు మోసపోవడానికి అమాయకులు కారని, కర్రుకాల్చి వాత పెడతారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ, వైస్ఎంపీపీ శాంతి, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, సర్పంచులు దార్లకుమార్, వెంకటేశ్వర్‌రావు, శంకర్‌నాయక్, నాయకులు చొక్కన్నపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, నాగులునాయక్, మధుసూదన్‌రెడ్డి, సాజ్యానాయక్, భీమయ్యగౌడ్, రాజు, బైరాపూర్ ఉప సర్పంచ్ రమేశ్‌గౌడ్, వెంకటయ్య ఉన్నారు.

## నేను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతా..

- వెల్దండ వైస్ఎంపీపీ శాంతీగోపాల్‌నాయక్
- నా భర్తకు బలవంతంగా కాంగ్రెస్ కండువా కప్పిండ్రు

నేడు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని, నా భర్తను బలవంతపెట్టి కాంగ్రెస్ కండువా కప్పిండ్రని వెల్దండ వైస్ఎంపీపీ శాంతీగోపాల్‌నాయక్ అన్నారు. సోమవారం ఆమె వెల్దండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ విజయతో కలిసి మీడియాతో మాట్లాడారు. నేను, నా భర్త ఎప్పుడూ కాంగ్రెస్‌కు ప్రచారం చేయలేదని, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతామన్నారు. జైపాల్‌యాదవ్ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. ప్రజా ప్రతినిధులను మభ్యపెట్టి బలవంతంగా కండువాలు కప్పడం ఎంత వరకు సమంజసమని గోళి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా బీఆర్ఎస్ గెలుపును అడ్డుకోలేరన్నారు. కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు భాస్కర్‌రావు, మాజీ ఎంపీపీ పుట్టారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, యూత్ అధ్యక్షుడు యాదగిరి, మధుసూదన్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భీమయ్యగౌడ్, శ్రీను, బస్రమోని శివ, బాబురావు, రాజు ఉన్నారు.

## లక్ష్మారెడ్డిని గెలిపించుకుందాం


కారు గుర్తుకు ఓటేయాలని మహిళలను కోరుతున్న జనార్దన్ రెడ్డి

ఊర్కొండ, నవంబర్ 27: ఈసారి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి లక్ష్మారెడ్డిని గెలిపించుకుందామని ఆ పార్టీ నాయకులు ఓటర్లను కోరారు. సోమవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని ముచ్చర్లపల్లి, రాంరెడ్డిపల్లి, ఊర్కొండపేట, రాచాలపల్లి, మాదారం, గుడిగానిపల్లి, బొమ్మరాజుపల్లి, రేవల్లి గ్రామాల్లో రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి, మండల ఎంపీపీ రాధాజంగయ్య ఆధ్యర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంల్లో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రాజయ్య, నాగోజీ, కిష్ణగౌడ్, ముచ్చర్ల ధర్మేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గోపాల్‌గుప్తా పాల్గొన్నారు.

## సమాజ సేవలో భాగస్వాములు కావాలి


ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సాయం అందజేస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, నవంబర్ 27: సమాజసేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన బోళ్ల బాలమణి కుమార్తె అనూష వివాహానికి, రాధాకృష్ణ ట్రస్టు తరపున జెడ్పీటీసీ రూ.10,116 అందజేశారు. అనంతరం మండల కేంద్రంలో కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న నార్లకంటి మల్లేశ్‌ను నాయకులు పరామర్శించారు. బాధితుడికి జెడ్పీటీసీ రూ.5వేలు, వైస్ ఎంపీపీ ఆనంద్ రూ.5వేలు, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి రూ.5వేలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు వీరయ్య, ఉప సర్పంచ్ రామకృష్ణ, నాయకులు లాయక్‌అలీ, లక్ష్మణాచారి, వెంకటేశ్, చంద్రయ్య, శివ, మహేశ్, రాజు, వెంకటయ్య, రమేశ్ ఉన్నారు.

## పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలి


అన్మాస్‌పల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్

కడ్తాల్, నవంబర్ 27: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంతోపాటు గుర్లకుంట తండా, అన్మాస్‌పల్లి, పుల్లేరుబోడు తండా, జమ్ములబావి తండాల్లో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్ నాయకులు పేదలను పట్టించుకోలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రైతులు ఆగమైతారని తెలిపారు. కాంగ్రెస్ మాయా మాటలను నమ్మితే గోస తప్పదన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షులు వెంకటేశ్, మహేశ్‌యాదవ్, వార్డు సభ్యులు గిరి, రమేశ్, శ్రీనునాయక్, కుమార్, శ్రీరాములు, దేవూలా, నాయకులు గంప శ్రీను, నర్సింహాగౌడ్, లాయక్‌అలీ, లక్షణాచారి, కృష్ణయ్య, చంద్రునాయక్, శేఖర్, రాఘవాచారి, రమేశ్, మల్లేశ్, ప్రశాంత్, ప్రేమ్‌కుమార్, భాస్కర్, వెంకటేశ్, మురళి, రాజు, అంజయ్య, రవి, నరేందర్, శంకర్ పాల్గొన్నారు.

## కారుగుర్తుకు ఓటెయ్యాలి


వెల్దండలో జెడ్పీటీసీ విజితారెడ్డి, బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

వెల్దండ నవంబర్ 27: బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని జెడ్పీటీసీ విజితారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. మండల పరిధిలోని కుప్పగండ్ల, చౌదర్‌పల్లి, నారాయణపూర్‌లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతు నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వ్యవసాయ పొలాల వద్ద రైతులను, కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ వెంకటయ్య, యూత్ అధ్యక్షుడు యాదగిరి, నాయకులు చొక్కన్నపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వెల్దండ ఎంపీటీసీ నిరంజన్, ఆనంద్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాలే శ్రీరామ రక్ష


ఆమనగల్లు 13వ వార్డులో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

ఆమనగల్లు, నవంబర్ 27: అభివృద్ధి , సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్ అన్నారు. ఆమనగల్లు మండలం, మున్సిపాలిటీలో ఆదివారం ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ కారుగుర్తుకే ఓటేయాలని కోరారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి,బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, కౌన్సిలర్ కమఠం రాధమ్మ, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీపార్టీని ఆశీర్వదిద్దాం

- కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం


బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని కల్వకుర్తిలో చేపల విక్రేతను కోరుతున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, నవంబర్ 27: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను మరోసారి ఎమ్మెల్యే గెలిపించుకుని కల్వకుర్తి అభివృద్ధిలో మమేకం అవుదామని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పిలుపునిచ్చారు. సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థికి, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే బతుకులు ఆగమైతాయని హెచ్చరించారు. కల్వకుర్తి మండలం మార్చాలలో, కల్వకుర్తి మున్సిపాలిటీ 21వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గుండూర్‌లో బీఆర్ఎస్ నాయకుడు సూర్యప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు.


మార్చాలలో ఇంటింటికీ వెళ్లి ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ నాయకులు


కల్వకుర్తి 21వ వార్డులో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

## వైభవంగా మైసిగండి మైసమ్మ జాతర

కడ్తాల్, నవంబర్ 27: భక్తుల కొంగుబంగారంగా ప్రసిద్ధిగాంచిన మైసిగండి మైసమ్మతల్లి జాతర ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతీ సంవత్సరం కార్తీక మాసంలో అమ్మవారి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. ఉత్సవాల్లో భాగంగా సోమవారం మొదటి రోజు ఆలయ ప్రధాన అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య అమ్మవారికి క్షీరాభిషేకం, కుంభహారతి అనంతరం అమ్మవారిని విశేష అలంకరణలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.